కమ్మ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కమ్మ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): వసంతనగర్‌లోని కాకతీయ సేవా సమితి కార్యాలయంలో బుధవారం కేపీహెచ్‌బీ కమ్మ సంఘం-2025 క్యాలెండర్‌ను కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. సంఘంలో పేద వారికి ఆర్థిక సహాయంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి అందించేందుకు ప్రయత్నం చేద్దామన్నారు. సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో యర్రా నాగేశ్వరరావు, గణేషుని అజయ్‌కుమార్, చంద్ర వెంకటేశ్వరరావు, గంగూరి శ్రీనివాసరావు, కరుటూరి దొరబా బు, జ్యోతిబసు, ఆలూరి శంకర్, శివరామకృష్ణ, రామారావు, రోశయ్య, పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్..



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్, తదితరులు

హైదర్‌నగర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): చందానగర్ ఆర్యవైశ్య సంఘం నూతన సంవత్సరం - 2025 క్యాలెండర్‌ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి పీఏసీ ఛైర్మన్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం చందానగర్ అధ్యక్షుడు పబ్బా మల్లేష్‌గుప్తా, జనరల్ సెక్రటరీ సంపత్‌గుప్తా, కోశాధికారి జయకృష్ణగుప్తా, పసుమర్తి శ్రీనివాస్‌గుప్త, కేవీ మురళీ కృష్ణగుప్త, కృష్ణమోహన్‌గుప్తా, శంకర్‌రావు గుప్తా, రమేష్ గుప్తా, సుబ్రమణ్యం గుప్తా, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన



ప్రమాదాల నివారణ ప్రతిజ్ఞ చేస్తున్న రవాణా శాఖ సిబ్బంది, వాహనదారులు

కేపీహెచ్‌బీ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ప్రతి సంవత్సరం భారత దేశంలో సుమారుగా 6 లక్షలకు పైచిలుకు రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాటిల్లో లక్షా 73 వేల వరకు ప్రజలు మృత్యువాత పడుతున్నారని ఆర్టీఏ అధికారులు వెల్లడించారు. 'జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం - 2025' పురస్కరించుకుని కూకట్‌పల్లి మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనిబాబు ఆధ్వర్యంలో బుధవారం కూకట్‌పల్లిలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. రవాణ శాఖ ఆధ్వర్యంలో జనవరి 31 వరకు మాసోత్సవ కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారి దేశంలో సగటున 3 - 4 నిమిషాలకొక ప్రమాదానంతర మరణం సంభవిస్తోందంటే పరిస్థితి తీవ్రత ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రహదారి భద్రతా నియమాలు పటించి ప్రమాదాలు నివారిస్తామంటూ సిబ్బంది, వాహనదారులచే ప్రతిజ్ఞ చేయించారు.



రోడ్డుపై పారే నీటిని దారి మళ్ళించేందుకు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం(ఫైల్)

ఫలించిన 'ట్రెంచి' ట్రిక్

- తులసినగర్-గాయత్రినగర్ మధ్య ట్రెంచి నిర్మాణం
- కాలనీలో నిత్యం పారుతున్న వరద, లీకేజీ నీటికి చెక్
- ప్రజా ప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్న స్థానికులు

కొంత కాలంగా పర్వత్‌నగర్ ఎగువ ప్రాంతం నుంచి వర్షపు నీరు, తాగునీటి సరఫరా అయ్యేటప్పుడు లీకేజీ అయ్యేది. దీంతో పల్లపు ప్రాంతాలైన తులసినగర్-గాయత్రినగర్ వీధుల్లో నిత్యం డ్రైనేజీ నీరు పారుతుండడంతో స్థానికులకు, ప్రయాణికులకు ఇబ్బందిగా ఉండేది. ఈ సమస్యను పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకురాగా స్పందించి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేశారు. ఆశించిన ఫలితాన్ని సాధించారు.

అల్లాపూర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పర్వత్‌నగర్ ఎగువ ప్రాంతం నుంచి వర్షపు నీరు, తాగునీటి సరఫరా లీకేజీ సమస్యకు అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. తులసి నగర్ - గాయత్రినగర్ మధ్యన ఐరన్ గ్రిల్స్‌తో ట్రెంచి ఏర్పాటు చేసి, దాని ద్వారా వర్షపు నీరు, తాగునీటి లీకేజీ రోడ్డుపై పారకుండా మ్యాన్ హోల్‌లోనికి వెళ్లేలా ఏర్పాటు చేశారు. డిసెంబరు 10వ తేదీన చేపట్టిన ఈ పనులు జయప్రదం అవడంతో అధికారులు ఊపిరి పీల్చుకోగా, స్థానికుల్లో సంతృప్తి నెలకొంది. జఠిలమనుకున్న ఈ సమస్యకు ట్రెంచి ట్రిక్‌తో జయించిన అధికారులను స్థానికులు కొనియాడుతున్నారు.



పర్వత్‌నగర్ వైపు ట్రెంచి నిర్మాణ దశలో తీసిన ఫొటో (ఫైల్)

గతేడాది ఇలాంటి ట్రెంచి..

గతేడాది కూడా ఇలాంటి ట్రెంచి నిర్మాణంతో ఆంధ్రాబ్యాంక్ (యూనియన్ బ్యాంక్) వీధిలో కూడా చిరకాల సమస్యను పరిష్కరించారని గాయత్రి నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సంజీవ్ తెలిపారు. అల్లాపూర్ ప్రధాన రహదారిలోని వివేకానంద నగర్ విగ్రహం మొదలుకొని వచ్చే వర్షపు నీరు పెద్ద ఎత్తున ఆంధ్రాబ్యాంకు వీధిలోకి మళ్లడంతో స్థానికులకు ఇబ్బంది కలిగేది. నాటి అధికారులు, ప్రజాప్రతినిధుల చొరవతో వీధి మొదట్లో నీరు ఇంకిపోయేలా ట్రెంచిని నిర్మించారు. ఫలితంగా వరద వీధిలోకి వెళ్లకుండా నేరుగా డ్రైన్‌లోకి మళ్లిందని సంజీవ్ పేర్కొన్నారు. ఇటీవల పర్వత్ నగర్ వద్ద నిర్మించిన ట్రెంచి పెద్ద ప్రణాళికతో కాకపోయినా, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబీహ బేగం జరిపిన పాదయాత్రలో భాగంగా గుర్తించిన సమస్య అని, ప్రత్యేక నిధులు ఏమీ లేకపోయినా అధికారుల ఆలోచనల ఫలితంగా సక్సెస్ అయ్యామని సంజీవ తెలిపారు.



గాయత్రి నగర్‌లో రోడ్డుపై పారుతున్న నీరు (ఫైల్)




మురుగును నిలువరించి కాలనీవాసులకు ఉపశమనాన్ని కలిగించిన అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం, కూకట్‌పల్లి ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించిన అధికారులు, సిబ్బందికి అభినందనలు.

– తాటికొండ సంజీవ, ప్రధాన కార్యదర్శి, గాయత్రి నగర్ సంక్షేమ సంఘం



ఆంధ్రాబ్యాంక్ వీధి మొదట్లో వరద నీటికోసం నిర్మించిన ట్రెంచి



కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.55, పచ్చి మిర్చి రూ.45, బజ్జి మిర్చి రూ.23, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.15, బీన్స్ రూ.55, క్యారెట్ రూ.37, గోబి పువ్వు రూ.25, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.37, క్యాప్సికం రూ.50, ఆలుగడ్డ రూ.26, కీర రూ.13, దోసకాయ రూ.21, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.18, కంద రూ.45, ఉల్లిపొరక రూ.45, ఉల్లిగడ్డ రూ.34, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.7-8, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.28, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.35, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.18, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు గురువారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్ పనుల కారణంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో గురువారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ రాకేష్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ పద్మావతి నగర్ ఫీడర్ పరిధిలోని జేకే పాయింట్ హోటల్ సమీప ప్రాంతం, రాణా ప్రతాప్ నగర్, రాధా కృష్ణ సొసైటీ, థామస్ స్కూల్ ప్రాంతం, శివ బస్తీ, కొత్తూరి సీతయ్య నగర్, దర్గా ఏరియాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ ఉండదని ఏఈ తెలిపారు.

వసంతనగర్ పరిధిలో..

కేపీహెచ్‌బీకాలనీ: వసంతనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని సాయిహిల్స్ ఫీడర్ బైఫరికేషన్ నేపథ్యంలో గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ట్లు ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు గోకుల్ ప్లాట్స్, వినాయక్ పార్కు, వెంకటరమణ కాలనీ ప్రాంతా ల్లో విద్యుత్ ఉండదన్నారు.

దుప్పట్లు పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): భగీచసింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 31 రాత్రి సమయాల్లో రోడ్డు పక్కన నిద్రిస్తున్న నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో గత 12 ఏళ్లుగా ఆహారం, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు పోలాకి కిషోర్ కుమార్ తెలిపారు. చలితో వణికిపోతున్న వారిని గుర్తించి జీహెచ్ఎంసీ సెల్టర్లకు తరలించాలని అధికారులకు విన్నవిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రేగాల దుర్గాప్రసాద్, రట్టి భీమరాజు, మున్నా, ఎ.దేవా, రట్టి నవీన్, సాయి, రాజు, రేగాల మోక్ష తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న కిశోర్ కుమార్ తదితరులు

లక్ష్మీప్రసన్నకు డాక్టరేట్



హైదరాబాద్ సిటీ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): కోనేరు లక్ష్మయ్య(కేఎల్)డీమ్డ్ యూనివర్సిటీ (బాచుపల్లి క్యాంపస్)లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న యేలూరి లక్ష్మీ ప్రస న్న జేఎన్‌టీయూ నుంచి పీహెచ్‌డీ(డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) డాక్టరేట్ పొందారు. 'ఎన్‌హాన్స్ ప్రైవ సీ ఇన్ వైర్‌లెస్ యూజింగ్ స్కోర్ బేస్డ్ యాడాప్టివ్ ఫిక్స్‌డ్ కె-యానిమిటీ అండ్ హైబ్రిడ్ ఏఎన్‌ఐ రెయిన్ ఫాల్ ఆప్టిమైజేషన్ అల్గారిథమ్స్' అంశంపై లక్ష్మీప్రసన్న చేసిన పరిశోధనకు సంబంధించి జేఎన్‌టీయూ పరీక్షల విభాగం డైరెక్టర్ తాజాగా నోటిఫికేషన్ జారీచేశారు. ప్రఖ్యాత జేఎన్‌టీయూ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ పొందిన లక్ష్మీప్రసన్నకు కెఎల్ యూనివర్సిటీ ఆచార్యులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు. తన పరిశోధన విజయవంతంగా పూర్తి కావడానికి సహకరించిన జేఎన్‌టీయూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులకు, వర్సిటీ ఉన్నతాధికారులకు డాక్టర్ లక్ష్మీప్రసన్న కృతజ్ఞతలు తెలిపారు.

కుళ్లిపోయిన టమాటాలు.. బొద్దింకలు

- పలు రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

పేట్‌బషీరాబాద్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి సుచిత్రా సర్కిల్ పరిధిలోని పలు రెస్టా రెంట్లలో జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉలవ చారు, మల్నాడు కిచెన్, ట్రైన్‌థీన్ రెస్టారెంట్‌లో అధికారులు తనిఖీ లు చేయగా కుళ్లిపోయిన టమా టాలు, నాన్‌వెజ్‌లో సింథటిక్ ఫుడ్ కలర్స్ కలిపినట్టు వంటగది అధ్వానస్థితిలో ఉండి బొద్దింకలు తిరగడం అధి కారులు గుర్తించారు. కాలం చెల్లిన మసాలాలు, ఫ్రిజ్‌లో నాన్‌వెజ్ నిల్వ, బటర్ అప్లయ్‌కి పెయింటింగ్ బ్రష్ వాడుతున్నట్లు, తుప్పుపట్టిన ఫ్రిజ్‌లో ఫుడ్ ఐటమ్స్ నిలువచేస్తున్నారు. అధికా రులు రెస్టారెంట్ల రికార్డులను, లైసెన్స్ లేకుండా నడుపుతున్న వారిపై జరిమా నాలను విధించారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న హోటల్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



ఒక రెస్టారెంట్‌లో అధ్వానంగా వంట గది

అల్వాల్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్

అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం దూలపల్లి జంక్షన్, అల్వాల్‌కు వెళ్లే ఐస్ ఫ్యాక్టరీ సమీపంలో లయోలా కాలేజీ ముందు పోలీసులు డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో 58 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వీరిని మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు బుధవారం కౌన్సెలింగ్‌కు పంపినట్లు అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు తెలిపారు.

-పేట్‌బషీరాబాద్, (ఆంధ్రజ్యోతి)



న్యూ ఇయర్ సందడి

- కిక్కిరిసిన హోటళ్లు, బేకరీలు
- సరికొత్త ఆఫర్లు పెట్టిన దుకాణదారులు
- ఆలయాల్లో భక్తుల పూజలు

కూకట్‌పల్లి/ కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 1 (ఆంధ్రజోతి): కూకట్‌పల్లి పరిధిలో కులమతాలకు అతీతంగా 2025 న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుకొన్నారు. కొందరు వ్యాపారులు సరికొత్త ఆఫర్‌లతో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. హోటళ్లలో చికన్, మటన్, ప్రాన్స్, ఫిష్ ఇలా ఒకటి తీసుకుంటే మరొకటి ఉచితమని, మరికొన్ని చోట్ల కాంబో ఆఫర్, కూల్‌డ్రింక్స్ ఫ్రి అంటూ ఆఫర్లు పెట్టారు. నూతన సంవత్సరం సందర్భంగా హోటళ్లు జనాలతో కిటకిటలాడాయి. నైట్ పార్టీలు చేసుకోడానికి హోటళ్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సింగల్స్.. కపుల్స్.. ఫ్యామిలి పేరిట ప్రత్యేక ఆఫర్లు ప్రకటించారు. కేక్ ఒక టి తీసుకుంటే మరో కేజీ ఉచితం.. కేక్‌తో కూల్‌డ్రింక్ ఉచితం పెట్టడంతో బేకరీలు జనాలతో కిక్కిరిశాయి.

గ్రేటర్ కమ్యూనిటీల్లో ఈవెంట్లు..

పలు గ్రేటర్ కమ్యూనిటీలతో పాటు పలు సంక్షేమ సంఘాల వారు కాలనీల్లో 2024 డిసెంబర్ 31 రాత్రి నుంచే ఈవెంట్లతో సందడి చేశారు. డీజే.. పాటలతో చేసిన డ్యాన్సులు... ఆటలు.. పాటలతో హోరెత్తాయి. 2025 సవంత్సరం పేరుతో మహిళలు ఇంటి ముందు రంగవళ్లులతో వేసిన ముగ్గులు ఆకర్షణగా నిలిచాయి. మొత్తానికి నగర ప్రజలు న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకొన్నారు.

ఆలయానికి పోటెత్తిన భక్తులు

న్యూ ఇయర్‌ను పురస్కరించుకొని శ్రీలా పార్క్ ప్రైడ్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. బుధవారం ఉదయం నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. అంతా మంచి జరగాలని తొలిరోజు దైవ దర్శనం చేసుకునేందుకు భక్తులు తరలివచ్చారు.



శ్రీలాపార్క్‌ప్రైడ్‌లోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి బారులు దీరిన భక్తులు

కూకట్‌పల్లి పరిధిలో 111డ్రంకెన్ డ్రైవ్ కేసులు

హైదర్‌నగర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 71కేసులు నమోదయ్యాయి. కూకట్‌పల్లి వై జంక్షన్ డీ-మార్ట్ వద్ద, ఖైత్లాపూర్ వద్ద నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో 69 కేసులు నమోదయ్యాయి. కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కొలన్ రాఘవరెడ్డి, ప్రగతినగర్ రోడ్, జేఎన్‌టీయూ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తనిఖీల్లో 42 కేసులు నమోదయ్యాయి.



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్



తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

- హైదర్‌నగర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి)



తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ఇతర నాయకులు

- కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 1(ఆంధ్రజ్యోతి)



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కూకట్‌పల్లి నియోజకవర్గ మహిళా విభాగం నాయకులు



కూకట్‌పల్ల కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఆస్‌బెస్టస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్, సభ్యులు

- హైదర్‌నగర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి)



సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు పోతుల రాజేందర్, చాట్ల రవి, సత్యనారాయణ



మాజీ మంత్రి కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

న్యూ ఇయర్ సంబరాలు



ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ద్వాక్రా మహిళా సమాఖ్య కార్యకర్తలు



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్‌కట్ చేస్తున్న డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్‌రావు



నూతన సంవత్సరం పురస్కరించుకుని గచ్చిబౌలిలోని సాయిదత్తా గణపతి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, నాయకులు

హైదర్‌నగర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): 2025 నూతన సంవత్సరం సందర్భంగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆయన నివాసంలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెప్పిన వారిలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, నాయకులు రాజుయాదవ్, మోహన్‌ముదిరాజ్, గంగాధర్, అక్తర్, డీఎస్ఆర్‌కె ప్రసాద్, మహమ్మద్ బేగ్ తదితరులు ఉన్నారు.

● డ్వాక్రా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, పద్మావతి, సౌందర్య, అరుణ, కృష్ణవేణి, రాజ్యలక్ష్మి, నాగలక్ష్మి, లక్ష్మి, దేవి, యోగీశ్వరి, నిర్మలమ్మ, ఎస్కే బీబీ, వల్లి, లక్ష్మీదేవి, శ్రీజ్యోతి గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఆశలు, ఆశయాలు, విజయాలు చేకూరి సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాంక్షించారు.

కేటీఆర్‌కు..

రాయదుర్గం: శేరిలింగంపల్లికి చెందిన పలువురు నాయకులు బుధవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, దార్గుపల్లి నరేష్, శ్రీనివాస్, రమేష్ గౌడ్ ఉన్నారు.

ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో..

గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ఫ్యాకల్టీ, విద్యార్థులు, సిబ్బందితో కలిసి డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్‌రావు కేక్‌కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది కాలంలో అన్ని డివిజన్లలో అద్భుతమైన ప్రగతిని సాధించినట్టు ఈ ఏడాది కూడా మరింత ప్రగతి సాధించి శిక్షణ కార్యక్రమాల్లో సరికొత్త ఒరవడి సృష్టించాలన్నారు.



నృత్యం చేస్తున్న కళాకారిణులు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం పురస్కరించుకుని మాదాపూర్ శిల్పారామం సందర్శకులతో సందడి సందడిగా మారింది. సెలవు దినం కావడంతో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి సదర్శకుడు వచ్చి పల్లె ప్రకృతి ఒడిలో సేద తీరారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను అలరించాయి. కేవీ సత్యనారాయణ శిష్య బృందం అమెరికా సంయుక్త రాష్ట్రాలోని సిన్సినాటి నగరానికి చెందిన చదలవాశ్రీల హంధవి, శ్రీదవరాలి, లోహిత చలసాని, అక్షర, వర్ష, శృతి, శివాత్మిక, జ్యోతి బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. సంధ్య రాజు శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా పుష్పాంజలి, జతిస్వరం, ఒకపరి కొకపరి, తిల్లాన అంశాలపై చక్కటి ప్రదర్శన ఇచ్చారు.



శిల్పారామానికి తరలివచ్చిన సందర్శకులు





మియాపూర్ కల్వరిటెంపుల్‌లో ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు, గీతాలు ఆలపిస్తున్న చిన్నారులు

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

మియాపూర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చర్చిల్లో క్రైస్తవులు మంగళవారం రాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రధానంగా ఆసియా ఖండంలోనే అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన మియాపూర్‌లోని కల్వరిటెంపుల్ పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన ప్రత్యేక గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బ్రదర్ సతీష్‌కుమార్ భక్తులకు వాఖ్యపరిచర్య చేశారు. మాదాపూర్, హైటెక్‌సిటీ , మియాపూర్, మదీనగూడ, హఫీజ్‌పేట, చందానగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, రాయదుర్గం, ప్రశాంత్ హిల్స్, గోపన్‌పల్లి, కొండాపూర్, నల్లగండ్ల, జీపీఆర్‌ఐక్వార్టర్స్ బీహెచ్‌ఈఎల్, కొండాపూర్, మసీద్‌బండ ప్రాంతాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.55, పచ్చి మిర్చి రూ.45, బజ్జి మిర్చి రూ.23, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.15, బీన్స్ రూ.55, క్యారెట్ రూ.37, గోబి పువ్వు రూ.25, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.37, క్యాప్సికం రూ.50, ఆలుగడ్డ రూ.26, కీర రూ.13, దోసకాయ రూ.21, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.18, కంద రూ.45, ఉల్లిపొరక రూ.45, ఉల్లిగడ్డ రూ.34, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.7-8, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.28, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్ట గొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.35, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.18, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు గురువారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్ పనుల కారణంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో గురువారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ రాకేష్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ పద్మావతి నగర్ ఫీడర్ పరిధిలోని జేకే పాయింట్ హోటల్ సమీప ప్రాంతం, రాణా ప్రతాప్ నగర్, రాధా కృష్ణ సొసైటీ, థామస్ స్కూల్ ప్రాంతం, శివ బస్తీ, కొత్తూరి సీతయ్య నగర్, దర్గా ఏరియాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ ఉండదని ఏఈ తెలిపారు.

వసంతనగర్ పరిధిలో..

కేపీహెచ్‌బీకాలనీ: వసంతనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని సాయిహిల్స్ ఫీడర్ బైఫరికేషన్ నేపథ్యంలో గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ట్టు ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు గోకుల్ ప్లాట్స్, వినాయక్ పార్కు, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.



రోడ్డుపై పారే నీటిని దారి మళ్ళించేందుకు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం(ఫైల్)

ఫలించిన 'ట్రెంచి' ట్రిక్

- తులసినగర్-గాయత్రీనగర్ మధ్య ట్రెంచి నిర్మాణం
- కాలనీలో నిత్యం పారుతున్న వరద, లీకేజీ నీటికి చెక్
- ప్రజా ప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్న స్థానికులు

కొంత కాలంగా పర్వత్‌నగర్ ఎగువ ప్రాంతం నుంచి వర్షపు నీరు, తాగునీటి సరఫరా అయ్యేటప్పుడు లీకేజీ అయ్యేది. దీంతో పల్లపు ప్రాంతాలైన తులసినగర్-గాయత్రినగర్ వీధుల్లో నిత్యం డ్రైనేజీ నీరు పారుతుండడంతో స్థానికులకు, ప్రయాణికులకు ఇబ్బందిగా ఉండేది. ఈ సమస్యను పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకురాగా స్పందించి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేశారు. ఆశించిన ఫలితాన్ని సాధించారు.

అల్లాపూర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పర్వత్‌నగర్ ఎగువ ప్రాంతం నుంచి వర్షపు నీరు, తాగునీటి సరఫరా లీకేజీ సమస్యకు అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. తులసి నగర్ - గాయత్రినగర్ మధ్యన ఐరన్ గ్రిల్స్‌తో ట్రెంచి ఏర్పాటు చేసి, దాని ద్వారా వర్షపు నీరు, తాగునీటి లీకేజీ రోడ్డుపై పారకుండా మ్యాన్ హోల్‌లోనికి వెళ్లేలా ఏర్పాటు చేశారు. డిసెంబరు 10వ తేదీన చేపట్టిన ఈ పనులు జయప్రదం అవడంతో అధికారులు ఊపిరి పీల్చుకోగా, స్థానికుల్లో సంతృప్తి నెలకొంది. జఠిలమనుకున్న ఈ సమస్యకు ట్రెంచి ట్రిక్‌తో జయించిన అధికారులను స్థానికులు కొనియాడుతున్నారు.



పర్వత్‌నగర్ వైపు ట్రెంచి నిర్మాణ దశలో తీసిన ఫొటో (ఫైల్)

గతేడాది ఇలాంటి ట్రెంచి..

గతేడాది కూడా ఇలాంటి ట్రెంచి నిర్మాణంతో ఆంధ్రాబ్యాంక్ (యూనియన్ బ్యాంక్) వీధిలో కూడా చిరకాల సమస్యను పరిష్కరించారని గాయత్రి నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సంజీవ్ తెలిపారు. అల్లాపూర్ ప్రధాన రహదారిలోని వివేకానంద నగర్ విగ్రహం మొదలుకొని వచ్చే వర్షపు నీరు పెద్ద ఎత్తున ఆంధ్రాబ్యాంకు వీధిలోకి మళ్లడంతో స్థానికులకు ఇబ్బంది కలిగేది. నాటి అధికారులు, ప్రజాప్రతినిధుల చొరవతో వీధి మొదట్లో నీరు ఇంకిపోయేలా ట్రెంచిని నిర్మించారు. ఫలితంగా వరద వీధిలోకి వెళ్లకుండా నేరుగా డ్రైన్‌లోకి మళ్లిందని సంజీవ్ పేర్కొన్నారు. ఇటీవల పర్వత్ నగర్ వద్ద నిర్మించిన ట్రెంచి పెద్ద ప్రణాళికతో కాకపోయినా, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబీహ బేగం జరిపిన పాదయాత్రలో భాగంగా గుర్తించిన సమస్య అని, ప్రత్యేక నిధులు ఏమీ లేకపోయినా అధికారుల ఆలోచనల ఫలితంగా సక్సెస్ అయ్యామని సంజీవ తెలిపారు.



గాయత్రీ నగర్‌లో రోడ్డుపై పారుతున్న నీరు (ఫైల్)



మురుగును నిలువరించి కాలనీవాసులకు ఉపశమనాన్ని కలిగించిన అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం, కూకట్‌పల్లి ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించిన అధికారులు, సిబ్బందికి అభినందనలు.

- తాటికొండ సంజీవ, ప్రధాన కార్యదర్శి, గాయత్రి నగర్ సంక్షేమ సంఘం



ఆంధ్రాబ్యాంక్ వీధి మొదట్లో వరద నీటికోసం నిర్మించిన ట్రెంచి

ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్

హైదర్‌నగర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): చందానగర్ ఆర్యవైశ్య సంఘం నూతన సంవత్సరం - 2025 క్యాలెండర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం చందానగర్ అధ్యక్షుడు పబ్బా మల్లేష్‌గుప్తా, జనరల్ సెక్రటరీ సంపత్‌గుప్తా, కోశాధికారి జయకృష్ణగుప్తా, పసుమర్తి శ్రీనివాస్‌గుప్త, కేవీ మురళీకృష్ణగుప్త, కృష్ణమోహన్‌గుప్తా, శంకర్‌రావు గుప్తా, రమేష్ గుప్తా, సుబ్రమణ్యం గుప్తా, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గృహిణి ఆత్మహత్య

రాయదుర్గం, జనవరి1(ఆంధ్రజ్యోతి): ఓ గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గచ్చిబౌలి జీపీఆర్‌ఏ క్వార్టర్స్‌లో నివాసం ఉండే బాలమణి(31) ఆమె భర్త పప్పల సతీష్ కలిసి ఉంటుంది. కాగా బాలామణి సుమారు పదేళ్ల నుంచి ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలకు సిద్ధమౌతుంది. ఈ క్రమంలో తరచూ ఫెయిల్యూర్ కావడంతో బాధపడుతూ ఉండేది. ఈక్రమంలో బుధవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఆమె ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు సాయంతో తలుపులు పగలగొట్టి చూడగా మృతిచెంది ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దుప్పట్లు పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): భగీచసింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 31 రాత్రి సమయాల్లో రోడ్డు పక్కన నిద్రిస్తున్న నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో గత 12 ఏళ్లుగా ఆహారం, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు పోలాకి కిషోర్ కుమార్ తెలిపారు. చలితో వణికిపోతున్న వారిని గుర్తించి జీహెచ్ఎంసీ సెల్టర్లకు తరలించాలని అధికారులకు విన్నవిస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో రేగాల దుర్గాప్రసాద్, రట్టి భీమరాజు పాల్గొన్నారు.

తగ్గిన క్రైమ్‌రేట్

- ట్రాఫిక్ రూల్స్‌పై వాహనదారులకు అవగాహన ఫలితం
- మద్యం ప్రియులకు కౌన్సెలింగ్ గత సంవత్సరం కంటే ఈసారి 65% కేసులు తక్కువగా నమోదు
- జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక కృషితో మెరుగైన ఫలితాలు



విధి నిర్వహణలో పోలీసులు (ఫైల్)



హెల్మెట్ ధరించేలా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్ (ఫైల్)

గాజులరామారం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై ప్రమాదాలను అరికట్టేందుకు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు కృషిచేస్తున్నారు. ప్రయాణికులు సురక్షితంగా వారి గమ్య స్థానానికి చేరేవిధంగా పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తూ గత యేడాది కంటే ఈయేడాది ప్రమాదాల సంఖ్య తగ్గడంలో సఫలీకృతులయ్యారు. జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ నేతృత్వంలో ఎప్పటికప్పుడు వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తున్నారు. వాహనాలను నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ కొరడా ఝులిపిస్తున్నారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా నగర శివారు కావడం, పారిశ్రామిక వాడలు, బహుళ కంపెనీలు, అంతర్జాతీయ విద్యాసంస్థలు, గ్రామీణ నేపథ్యం రోజురోజుకు జనాభా పెరుగుతుండడం వేల సంఖ్యలో వాహనాలు రోడ్లపైకి రావడంతో చిన్న పాటి అంతరాయం ఏర్పడితే చాలు గంటలకొద్ది వాహనాలు రోడ్డుపైనే నిలిచిపోతున్నాయి. దీనిని అధిగమించేందుకు జీడిమెట్ల పోలీసులు వాహనాలను క్లియర్ చేసేందుకు కృషిచేస్తున్నారు.

వేగ నియంత్రణకు ప్రత్యేక నిఘా

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్‌రోడ్డు, గండిమైసమ్మ రోడ్డులో ప్రయాణించే వాహనదారుల వేగాన్ని నియంత్రించేందుకు సీఐ శ్రీనివాస్ నేతృత్వంలో ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రమాదాల నివారణకు పలు శాఖల అధికారులతో మమేకమై వారి సమన్వయంతో ఏమాత్రం నిర్లక్ష్యంచేయకుండా రోడ్డుపై ప్రమాద సూచిక బోర్డులు, అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, జీహెచ్‌ఎంసీ, విద్యుత్, ఆర్‌అండ్‌బీ, హెచ్‌ఎండీఏ, ఫారెస్ట్ పలు శాఖాధికారుల సమన్వయంతో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ముందుకెళ్తున్నారు.

ట్రాఫిక్ సమస్యలేకుండా చూస్తాం



భవిష్యత్తులో జీడిమెట్ల ట్రాఫిక్ పీఎస్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రయత్నిస్తున్నాం. ప్రతీ వాహనదారుడు రోడ్డుపైకి వచ్చి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరేవిధంగా కృషిచేస్తున్నాం. పండుగలప్పుడు డ్రోన్‌ల ద్వారా ట్రాఫిక్ ఎప్పటికప్పుడు నియంత్రించేందుకు చూస్తున్నాం.

- బి.శ్రీనివాస్, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై 2024 జనవరి 1వ తేదీ నుంచి ఈనెల వరకు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 3,83,578 కేసులు నమోదు కాగా రూ.17,75,23,080 కోట్ల చలాన్‌లు విధించారు. గత సంవత్సరం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 3,482 కేసులు నమోదు కాగా, ఈ సంవత్సరం కేవలం 1,473 కేసులు మాత్రమే నమోదయ్యాయి. దీని వెనక పోలీసుల కౌన్సెలింగ్ బాగా పనిచేసింది. దీంతో ఈ సంవత్సరం 65 శాతం కేసులు తక్కువగా నమోదయ్యాయి.

మానవత్వంలోనూ ఆదర్శమే..

భారీ వర్షాలు పడినప్పుడు, డ్రైనేజీ మురుగు రోడ్లపై పారిన సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. ఆ సమయంలో అది మాపని కాదని అనుకోకుండా ఆ సమస్యలను పరిష్కరిస్తున్నారు. రోడ్డు దాటేందుకు ఇబ్బందులు పడుతున్న వికలాంగులు, వృద్ధులు, పిల్లలను నేరుగా వారే దగ్గరుండి రోడ్డు దాటిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు.

రద్దీని తగ్గించేందుకు జంక్షన్‌ల విస్తరణ

జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గాజులరామారం, కుత్బుల్లాపూర్ టీ జంక్షన్, ఐడీపీఎల్, జగద్గిరిగుట్ట, షాపూర్‌నగర్, బౌరంపేట చౌరస్తా మొత్తం 6 ప్రధాన జంక్షన్‌లలో నిత్యం రద్దీగా మారింది. దీంతో సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణకోసం ప్రత్యేక దృష్టి సారించారు. రోడ్డు మధ్యలో ట్రాఫిక్‌కు ఇబ్బందికరంగా మారిన ప్రముఖులు, రాజకీయ పార్టీల నేతల విగ్రహాలను తొలగించేందుకు ఆయాపార్టీల నాయకులతో మాట్లాడి రోడ్డు పక్కన విగ్రహాలను ఏర్పాటు చేయించారు. అదే విధంగా పలు శాఖాధికారుల సమన్వయంతో పై ఆరు చౌరస్తాలను విస్తరించేందుకు రోడ్డుకు అడ్డంగా ఉన్న చిరు వ్యాపారాలను జీహెచ్‌ఎంసీ అధికారులుతొలగించారు. రోడ్ల విస్తరణ పనులను సైతం చేయించి మెరుగైన ఫలితాలను సాధిస్తూ సఫలీకృతులవుతున్నారు.

కుళ్లిపోయిన టమాటాలు.. బొద్దింకలు

పలు రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



ఒక రెస్టారెంట్‌లో అధ్వానంగా వంట గది

పేట్‌బషీరాబాద్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి సుచిత్రా సర్కిల్ పరిధిలోని పలు రెస్టారెంట్లలో జీహెచ్‌ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉలవచారు, మల్నాడు కిచెన్, ట్రైన్‌థీన్ రెస్టారెంట్‌లో అధికారులు తనిఖీలు చేయగా కుళ్లిపోయిన టమా టాలు, నాన్‌వెజ్‌లో సింథటిక్ ఫుడ్ కలర్స్ కలిపినట్టు వంటగది అధ్వానస్థితిలో ఉండి బొద్దింకలు తిరగడం అధి కారులు గుర్తించారు. కాలం చెల్లిన మసాలాలు, ఫ్రిజ్‌లో నాన్‌వెజ్ నిల్వ, బటర్ అప్లయ్‌కి పెయింటింగ్ బ్రష్ వాడుతున్నట్లు, తుప్పుపట్టిన ఫ్రిజ్‌లో ఫుడ్ ఐటమ్స్ నిలువచేస్తున్నారు. అధికా రులు రెస్టారెంట్లు రికార్డులను, లైసెన్స్ లేకుండా నడుపుతున్న వారిపై జరిమా నాలను విధించారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న హోటల్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసిన నూతన వడ్డెర సంఘం సభ్యులు

వడ్డెర కులస్తుల అభివృద్ధికి కృషిచేయాలి

గాజులరామారం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ వడ్డెర సంఘ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను బుధవారం ఆయన కార్యాలయంలో కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. వడ్డెర కులస్తులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలను త్వరగా అందించే టట్లు చూడాలని వారు తెలియజేశారు.



కల్వర్టు పనులను పరిశీలిస్తున్న ఇంజనీర్ సత్యప్రసాద్, స్థానిక నాయకులు

కల్వర్టు పనుల పరిశీలన

దుండిగల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ నుంచి గౌడవల్లి రైల్వే ట్రాక్ వరకు హెచ్‌ఎండీఏ నిధులతో నిర్మిస్తున్న కల్వర్టు పనులను హెచ్‌ఎండీఏ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యప్రసాద్‌తో కలిసి 2వ వార్డు కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్‌లు బుధవారం పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు పనులను మరింత ముమ్మరం చేశామని సత్యప్రసాద్ అన్నారు. ఈ కల్వర్టు పరిశీలనలో బండారి మహేష్, ముత్యంరెడ్డి, మల్లేష్ యాదవ్, మహేష్ రాజ్, బీరప్ప, యశ్వంత్ పటేల్ ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి : కొలన్

దుండిగల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డిని డివిజన్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలు నూతన ఉత్సాహంతో కొత్తసంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు,ఆశయాలుతీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆశిస్తున్నానన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఆంజనేయస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

గాజులరామారం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్ బతుకమ్మ బండలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయానికి బుధవారం తెల్లవారుజాము నుంచి భక్తులు పోటెత్తారు. అనంతరం పంచముఖ ఆంజనేయస్వామి క్యాలెండర్‌ను నాయకులు ఆవిష్కరించి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కమలాకర్, పరమేశ్వర పంతులు, చెట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ పరిధిలో డ్రంకెన్‌డ్రైవ్



అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం దూలపల్లి జంక్షన్, అల్వాల్‌కు వెళ్లే ఐస్ ఫ్యాక్టరీ సమీపంలో లయోలా కాలేజీ ముందు పోలీసులు డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో 58 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వీరిని మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు బుధవారం కౌన్సెలింగ్‌కు పంపినట్లు అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు తెలిపారు. -పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)

జీడిమెట్లలో 59 డ్రంకెన్‌డ్రైవ్ కేసులు

గాజులరామారం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు గండిమైసమ్మ, షాపూర్‌నగర్ చౌరస్తాలలో డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. రెండు ప్రాంతాల్లో కలిపి మొత్తం 59 కేసులు నమోదైనట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. పట్టుబడిన వాహనాలలో ఒక డీసీఎం, మూడు కార్లు, 55 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం

పేట్‌బషీరాబాద్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని గోదారిహోమ్స్‌లోని శ్రీ వేంకటేశ్వరాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా శ్రీవారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, తీర్థ ప్రసాదాలను స్వీకరించి, మొక్కులను చెల్లించుకున్నారు. డివిజన్‌లోని రుక్మిణీ ఎస్టేట్‌లోని దేవాలయం, ఎంఎన్‌రెడ్డినగర్‌లోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మ వారిని భక్తులు క్యూలైన్‌లో నిలబడి దర్శించుకున్నారు.

క్రైస్తవుల సమస్యలు పరిష్కరిస్తాం

ఐఎన్‌టీయూసీ నాయకుడు నాగరాజు

కుత్బుల్లాపూర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషిచేస్తుందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు చింతల నాగరాజు అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని బేతేలు చర్చిలో బుధ వారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడుతుందని, క్రైస్తవుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం పాస్టర్లు ఆయనను ఆశీర్వదించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలి

జీడిమెట్ల, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్‌యాదవ్ జగద్గిరినగర్ వాసులతో శామీర్ పేటలోని ఆయన కార్యాలయంలో కలిసి కమ్యూనిటీ హాల్ భవన అంతస్థులకు నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పున్నారెడ్డి, సురేష్‌రెడ్డి, పరశురాములు, బస్తీ వాసులు జగన్, మురళి, రమేష్ పాల్గొన్నారు.



ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన శేఖర్‌యాదవ్, బీజేపీ నాయకులు

కల్వరిటెంపుల్‌లో ప్రార్థనలు







మియాపూర్ కల్వరిటెంపుల్‌లో ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు, గీతాలు ఆలపిస్తున్న చిన్నారులు

మియాపూర్, జనవరి1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలను నగర శివారు శేరిలింగంపల్లి నియోజవర్గంలో ఘనంగా జరుపుకున్నారు. ఆంగ్ల సంవత్సరం 2025ను పురస్కరించుకుని నియోజకవర్గంలోని చర్చిల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మంగళవారం రాత్రినుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రధానంగా ఆసియాఖండంలోనే అతి పెద్ద చర్చిగా పేరుగాంచిన మియాపూర్‌లోని కల్వరిటెంపుల్ లక్షల సంఖ్యలో తరలివచ్చి నూతన సంవత్సర ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలపించిన ప్రత్యేక గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బ్రదర్ సతీష్‌కుమార్ భక్తులకు వాఖ్యపరిచర్య చేశారు. అదేవిధంగా మాదాపూర్, హైటెక్‌సిటీ , మియాపూర్, మదీనగూడ, హఫీజ్‌పేట, చందానగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, రాయదుర్గం, ప్రశాంత్‌హిల్స్, గోపన్‌పల్లి, కొండాపూర్, నల్లగండ్ల, జీపీఆర్‌ఐక్వార్టర్స్, బీహెచ్‌ఈఎల్, కొండాపూర్, మసీద్‌బండ ప్రాంతాల్లోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ఎంకెఆర్ ఫౌండేషన్ చైర్మన్, రెడ్డి సంఘం మాజీ సభ్యులు మాదాడి కృష్ణారెడ్డి చింతల్‌లోని కార్యాలయంలో 2025 నూతన క్యాలెండర్‌ను, ఎంకెఆర్ డెవలపర్స్ డైరీని ఆవిష్కరించారు.

- పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్

ఆర్యవైశ్య సంఘం నూతన క్యాలెండర్

హైదర్‌నగర్, జనవరి1(ఆంధ్రజ్యోతి): చందానగర్ ఆర్యవైశ్య సంఘం నూతన ఆంగ్ల సంవత్సరం-2025 క్యాలెండర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం చందానగర్ అధ్యక్షుడు పబ్బా మల్లేష్‌గుప్తా, జనరల్ సెక్రటరీ సంపత్‌గుప్త, కోశాధికారి జయకృష్ణగుప్త, పసుమర్తి శ్రీనివాస్‌గుప్త, కెవి మురళీ కృష్ణగుప్త, కృష్ణమోహన్‌గుప్త, శంకర్‌రావుగుప్త, రమేష్‌గుప్త, సుబ్రమణ్యంగుప్త, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శుభాకాంక్షల వెల్లువ



నూతన ఆంగ్లనామ సంవత్సరంలో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని దండమూడి ఎన్‌క్లేవ్ ఆయన నివాసంలో కుత్బుల్లాపూర్‌కు చెందిన పలువురు నాయకులు, మహిళా నాయకులు ఎమ్మెల్యేను కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. - పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)



నూతన ఆంగ్లనామ సంవత్సరం సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు ప్రతాప్‌గౌడ్‌ను కుత్బుల్లాపూర్ నియోజ కవర్గంలోని పలుకాలనీల సంక్షేమసంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కుత్బుల్లాపూర్ గ్రామంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షల వెల్లువ

హైదర్‌నగర్, జనవరి1(ఆంధ్రజ్యోతి): ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెప్పిన వారిలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, నాయకులు రాజుయాదవ్, మోహన్‌ముదిరాజ్, గంగాధర్, అక్తర్, డీఎస్ఆర్‌కె ప్రసాద్, మహమ్మద్ బేగ్ ఉన్నారు. అదే విధంగా డ్వాక్రా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, పద్మావతి, సౌందర్య, అరుణ, కృష్ణవేణి, శుభాకాంక్షలు తెలిపారు.